దిలీప్ బొంబాయిలో ప్రముఖ పారిశ్రామికవేత్త. ఆయనకు లేని వాప్యారమంటూ లేదు. వలభై ఐదు సంవత్సరాల అందగాడు.

ఎక్కడ ఏ ఫంక్షన్ జరిగినా ఆయన వుంటాడు. ఆయన యిచ్చే విరాళాలూ వుంటాయి।

దిలీప్‌తో పాటు బొంబాయిలో ప్రకాష్ కూడా వుంటున్నాడు.

# ముఖమల్ ముష్టటి

## నందం రామారావు

ప్రకాష్‌కు గొప్ప చదువుంది. ఐతే. ఆ చదువుకు తగ్గ ఉద్యోగం మాత్రం లేదు. అందుకే ప్రకాష్ అప్పుడప్పుడు దిలీప్‌కు పనుల్లో సహాయపడుతూ ఉంటాడు. అందుకు ప్రతిఫలంగా కొద్దో గొప్పో 'డబ్బు' అందుకుంటూ వుంటాడు.

ప్రకాష్ భార్య చాలా అంగకత్తె.

అందాన్ని నిర్వచించడం అనేక రకాలు గనుక ఎవరిష్టమొచ్చినట్టు వారు ఆమె అందాన్ని వూహించుకుంటారు.

ఆమె అందం గురించి విన్నవారేగాని చూసిన వారు లేరు।

అప్పుడామె బొంబాయిలో లేదు।

ఆంధ్రాలో ఒక మారుమూల గ్రామంలో పుట్టింట్లో వుంటోంది.

ఇంకో నాలుగు రోజుల్లో బొంబాయి వస్తుందని తెలిసింది.

* * *

బొంబాయి వస్తుందనుకున్న అందాల రాశి. వెన్నెల బొమ్మ రానేవచ్చింది.

ప్రకాష్ ప్రక్కన దీపను చూసిన అందరూ ఎంతో మెచ్చుకున్నారు. ముచ్చ



# సంతకం

ఘంటశాల ఫణిమోహన్



సంతకం అంటే చచ్చే భయం నాకు. అసలు భయం కంటే అనుమానం ఎక్కువ అని చెప్పచ్చు. దీనికి కారణం మొదట పెట్టిన సంతకానికి, తర్వాత చేసిన దానికి తేడా ఉంటుందేమోనన్న అనుమానం నన్ను తెగ వేధిస్తుంటుంది. అందుకే సంతకం పెట్టాలి అంటే తెగ హడావుడి పడిపోతాను. అప్పటికీ కనిపించిన కాగితం మీదల్లా సంతకం ప్రాక్టీసు చేస్తూనే ఉంటాను. అసలు ప్రభుత్వం సంతకాల విధానాన్ని తీసి వేలి ముద్రల పథకం అమలు జరిపితే బాగుంటుందని నా ఊహ. నా ఈ బలహీనతని ఎవరైనా కనిపెట్టేస్తారేమోనన్న భయం కూడా లేకపోలేదు. అందుకే ఆఫీసులో సాధ్యమైనన్ని తక్కువ సంతకాలతో తప్పించుకుంటూ ఉంటాను.

ఆ రోజు అకౌంట్స్ ఫైలు క్లోజ్ చేసి ఆఫీసరుగారికి పంపాను. అరగంటయ్యాక కబురొచ్చింది. ఆఫీసరుగారి రూములోకి వెళ్ళాను. ఆయన నన్ను చూసి "ఈ ఫైలు వెరిఫై చేసినట్లుగా సంతకం పెట్టండి" అంటూ ఫైలు నా చేతికిచ్చారు. నా గుండె గుభిల్లుమంది. నన్ను గమనిస్తున్నారేమోనని మా ఆఫీసర్‌గారి వైపు చూశాను. ఆయన మరో ఫైలు చూడటంలో నిమగ్నమయ్యారు. నెమ్మదిగా సంతకం పూర్తి చేసి ఆయన చేతికిచ్చాను. దాన్ని అందుకుని చూస్తూ, "ఇదేమిటి రామారావుగారూ. నా పేరు సంతకం చేశారు!" అన్నారు. అంతే నా కళ్ళు తిరిగాయి. ●

మైన జంటని అంతా అనందించారు.

ఏ ముహూర్తంలో చూశాడోగాని దిలీప్ ఆమెను చూసిన దగ్గరనుంచి నిద్రపోలేదు!

ఇంత అపురూప సౌందర్యవతి ప్రకాష్‌కు భార్యగా వుండడం, ఆమె చేసుకున్న మహాపాపమని వాపోయాడు. దీప పొందు పొందడమే ఈ జీవితానికి గొప్ప పరమార్థమని నిశ్చయించుకున్నాడు.

దానికోసం ఆలోచనలు చేశాడు. ఆలోచన ఫలితమే ఓ రోజు ప్రకాష్ ఇంట్లో పరిచయం—

"ఈమె నా భార్య దీప" అంటూ పరిచయం చేశాడు ప్రకాష్.

"నమస్కారం."

పరిచయాలు కలిగాయి.

"మీలాటివారు మా ఇంటికి రావడమే గొప్ప అదృష్టం. నిజంగా ఈ రోజు నా జీవితంలో శుభదినం" అన్నాడు ప్రకాష్.

దిలీప్ నవ్వి వూరుకున్నాడు.

ముగ్గురూ ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఇంతలో ఎవరో ప్రకాష్ కోసం వచ్చారు.

వొచ్చినాయన వదిలిపెట్టకుండా ప్రకాష్‌ను రమ్మంటూ కూర్చున్నాడు.

"ఇంట్లో అతిథి వున్నారు. రావడం కుదరదు." అన్నాడు ప్రకాష్.

"మీరలా అంటే కుదరదు. చాలా అర్జెంటు. ఒక గంటలో మిమ్మల్ని పంపించేస్తాను." అంటూ ప్రాధేయపడుతున్నాడు.

ఈ మాటలు విన్న దిలీప్ అక్కడ వుండడం బావుండదని లేచి—

"మిస్టర్ ప్రకాష్! మరోసారి మనం కలుసుకుందాం వస్తా" అంటూ వెళ్ళబోయాడు.

నిజం చెప్పాలంటే రాత్రికి డిన్నర్ ఏర్పాటు చేశాడు ప్రకాష్. దిలీప్ కోసం. ఇప్పుడు దిలీప్ వెడితే ఎలా?

"క్షమించండి దిలీప్‌గారూ! నేను ఓ గంటలో వస్తాను. ఈలోపు మీరు నా భార్యతో మాట్లాడుతూ వుండండి" అన్నాడు ప్రకాష్.

"నో నో ప్రకాష్. నేను వెళ్ళాలి."

"ఫరవాలేదండి. ఆయన తొందరగానే వొస్తారు. మీకోసమని ప్రత్యేకంగా భోజనాల ఏర్పాటు కూడా చేశాం. వుండండి." అంది దీప.

"అవును సార్! ఎంతో కాలానికి రాకరాక మీరు మా ఇంటి కొచ్చారు. నేను త్వరగానే వొస్తాను. వుండండి." అంటూ చెప్పి ప్రకాష్ బయటకెళ్ళిపోయాడు. వచ్చిన మనిషితో.

ఆ గదిలో ఇద్దరే వున్నారు!

ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో తెలియక ఇద్దరూ మౌనంగానే వుండిపోయారు.

గదిలో పరచుకున్న వెలుతురు దీప అందాన్ని రెట్టింపు చేసింది.

దిలీప్ తలెత్తి దీపకేసి చూశాడు. అదే సమయంలో ఆమె కూడా తలెత్తి దిలీప్‌కేసి చూసింది.

ఇద్దరూ ఒకరినొకరు చూసుకుని సిగ్గుపడ్డారు.

'ఈ అందమైన దీప ఈ ఒక్క రాత్రికి నా సొంతమైతే ఎంత బావుణ్ను!' అని చాలా సార్లు అనుకున్నాడు దిలీప్!

అతను జేబులోంచి సిగరెట్ తీసి లైటర్ కోసం జేబులు వెతుక్కున్నాడు. అది కనిపించకపోవడంతో —

"సారీ! లైటర్ మరిచిపోయాను. అగ్గిపుల్ల వుంటే యిస్తారా?" అన్నాడు.

దీప గబగబా మరో గదిలోకెళ్ళి అగ్గిపెట్టె తీసుకొచ్చి దిలీప్ కిచ్చింది.

అగ్గిపెట్టె తీసుకుంటూ వుండగా దీప చేతి వ్రేళ్ళు తగిలి దిలీప్ అదోరకమైన ఆనందం పొంది—

"థాంక్స్" అన్నాడు.

అతని థాంక్స్ కు దీప తలఎత్తి సుతారంగా నవ్వింది.

"మీరు మరోలా భావించనంటే ఒక్క మాట!" అన్నాడు దిలీప్.

"చెప్పండి!"

"ఏం అనుకోరు గదా!"

"అనుకునే మాటైతే మాత్రం వొద్దు!!"

"అలా కాదు. నా మనసులోని మాట చెప్పక తప్పదు!" దిలీప్ అన్నాడు.

మళ్ళీ సుతారంగా నవ్వింది దీప.

"మీరు చాలా అందంగా వుంటారు దీపా! నా దృష్టిలో మీకు ప్రకాష్ ఏ మాత్రం సరిపోలడు. మీలో అద్భుతమైన సౌందర్యం వుంది!"

"మీరిలా మాట్లాడ్డం బావుండలేదు!"

"అలాకాదు. ఇది నా మనస్సులో మీ పట్ల ఎంతో కాలం నుంచి వున్న అభిమానం"

"ఉండండి ఇప్పుడే వస్తాను" అంటూ దీప లోపలికెళ్ళింది.

ఆమెకు కోపం వచ్చి వెళ్ళిపోయిందేమోనని దిలీప్ కొంచెం కంగారుపడ్డాడు.

దాదాపు పదిహేను నిముషాలు గడిచిన తర్వాత దీప టీ కప్పుతో వచ్చి—

"తీసుకోండి" అంది.

"టీతోనే సరిపెడదామనుకుంటున్నారా?" అన్నాడు దిలీప్ నవ్వుతూ.

దీప మరోసారి సుతారంగా నవ్వి. "ఆయన వచ్చేసరికి ఆలస్యమవుతుందేమో. రండి. మా ఇల్లు చూపిస్తాను" అంది దీప.

టీ త్రాగిన తర్వాత దీపతో గదులు చూడ్డానికి లేచాడు దిలీప్.

"ఇది మా వంట గది."

"చాలా బావుంది."

"ఇటు రండి. ఇది మా గెస్ట్ రూం."

"చాలా బావుంది."

"ఇదిగో. ఇది ఈమధ్యనే కొన్నాం" టేప్ రికార్డర్. కలర్ టీవీ చూపించింది.

"చాలా బావుంది!"

దీప నవ్వింది.

"అటు వెళదాం. రండి."

ఇద్దరూ ప్రక్క ప్రక్కనే నడుచుకుంటూ మరో గదిలోకెళ్ళారు.

"ఇది మా బెడ్ రూమ్" నవ్వుతూ అంది దీప.

"చాలా బావుంది."

"మీకన్నీ బాగానే వున్నాయా?"

"అవును దీపా. మీతోపాటే ఇవన్నీ బావున్నాయి" అంటూ దీప చేతిని మృదువుగా పట్టుకున్నాడు దిలీప్.

దీప ఆ చేతిని విడిపించుకోవడానికి ప్రయత్నం చేసింది - కానీ దిలీప్ ఆమె చేతిని గట్టిగా పట్టుకుని- "ప్రియమైన దీపా! ఐ లవ్ యు" అంటూ ఆమె భుజంమీద చెయ్యి వేసి దగ్గరకు లాక్కున్నాడు అంతే!

టైమెంతయిందో తెలియదుగానీ ఆ గదిలోకి సన్నటి వెన్నెల మాత్రం వస్తున్నది కిటికీగుండా. వచ్చటి ముఖమల్ దుప్పటిమీద దిలీప్. దీపా పడుకుని వున్నారు. నగ్నంగా పడుకున్న వారి శరీరాల మీద వెన్నెల హాయిగా విశ్రాంతి తీసుకుంటోంది!

"మీరీ సహాయం చేసిపెడితే మిమ్మల్నీ జన్మలో మరచిపోలేను. మీ ఆసరాతో మా కుటుంబం కూడా ఒక స్టేటస్‌కి వస్తుంది."

"ష్యూర్. తప్పకుండా దీపా! రేపే లక్ష రూపాయలు పీకిస్తాను. ఇంత డబ్బు ఎక్కడిదని ప్రకాష్‌కు అనుమానం రాదా?"

"ఆ విషయాలు నేను చూసుకుంటాను."

"అలాగే. లక్ష రూపాయలు తప్పకుండా రేపిస్తాను. మరి నే వెళ్ళరానా."

"రేపు కలుస్తావుగదా డియర్" దిలీప్ లేచి మరోసారి దీపను ముద్దుపెట్టుకుని వెళ్ళిపోయాడు.

* * *

"ఇదిగో ప్రకాష్! దిలీప్ ఇచ్చిన లక్ష రూపాయలు. నావాటా నాకిస్తే నే వెళ్ళిపోతాను."

"తప్పకుండా దీపా! నాకోసం శ్రమపడి ఆంధ్రాలో ఎక్కడో మారుమూల వున్న గ్రామంనించి వచ్చి నా భార్యగా చాలా చక్కగా నటించావ్. చదువుకుని వుద్యోగం రాక. కుటుంబాన్ని పోషించడంకోసం ఇలా భార్యగా నటించడం. నీలాటి వారికి పరాయి రాష్ట్రాల్లో చాలా తేలిక. మళ్ళీ ఎప్పుడైనా అవసరం వొస్తే నీ దగ్గరకే వొస్తాను. ఇక్కడి వారి దృష్టిలో నువ్వు పుట్టింటి కెళ్ళినట్టు. ఇక్కడి వాతావరణం. నీకు నీకు పడలేదు. కొంతకాలం పోయినతర్వాత మళ్ళా వొస్తావ్. ఇదీ నీ గురించి నే చెప్పే కథ." అన్నాడు ప్రకాష్.

"చాలా బావుంది ప్రకాష్. నేనీ రాత్రికే వెళ్ళిపోతాను."

"అలాగే"

ప్రకాష్ ఇచ్చిన పాతిక వేల రూపాయలు సూట్‌కేస్‌లో సర్దుకుంది దీప.

దిలీప్ తన ఎ.సి. గదిలో కూర్చుని పకపకా నవ్వుకుంటున్నాడు - మరో లక్ష రూపాయల దొంగనోట్లు మార్కెట్‌లోకి వెళ్ళినందుకు దీప ద్వారా!

* * *

ప్రతి మనిషీ బ్రతకడానికి కష్టపడాలి. దిలీప్‌లా. దీపలా బ్రతకడం కూడా ఒక కష్టమే అదీజీవితమే అనేవాళ్ళు వుండొచ్చు. అలా అనుకునే వారికో నమస్కారం!

## విశ్వమే ఏకమే - కె. అరుణావ్యాస్

"కేర్... కేర్.. క్వువ్వా.. హువ్వా."

పసిపాప భూమి మీదపడ్డ మరుక్షణం తన అస్తిత్వాన్ని లోకానికి చాటే యత్నం. ఇచ్చే సంకేతం.... పురిటినెప్పుల సాకల్యం. మాతృత్వ సాఫల్యం స్త్రీత్వ సార్థక్యం. క్రొత్త సృష్టి. తినరాని పండు పుట్టె.. తీపి తీపి.. పుడమీ ప్రాణీ. తల్లీ బిడ్డా..... బోన్ ఆఫ్ మై బోన్. ఫ్లెష్ ఆఫ్ మై ఫ్లెష్.... తల్లి పొత్తిళ్ళలో దాగి. చీర కుచ్చిళ్ళలో ఇమిడి. పాలగుండెల్లో ఒదిగి.. సృష్టికర్త సృష్టి....తల్లీ బిడ్డా.... ఆనందం తెరలై. పొరలై అలలై అర్ణవమై అహ్లాద తరంగ డోలికా సయ్యాట. పసిపాప కేరింతల పాట ధారలై పీయూష....తన్మయిస్తూ యోష! ఈ చిన్నారి ఎదిగీ .... స్థిరమై .... చిరమై .... మరో షేక్స్‌పియర్ మరొక ఐన్‌స్టీన్ ఐతే.... ఆకాశ సౌధాల అంబర పరిమాణమై.... ఇల్లంతా ఉత్సాహం.... విందుదనం.... సందడి .... వడివడిగా....పరుగిడగా ఎవ్విర్ థింగ్ ఈజ్ రైట్ విత్ ది వరల్డ్.

అంతలో .... హఠాత్తుగా ఆకాశాన్ని త్రుంచుతూ అశనిపాతంలా భయంకర మృత్యు కరాళ దంష్ట్రి ఈ ఉత్తేజాన్ని.... ఈ చైతన్యాన్ని.... ఈ సంరంభాన్ని.... కాటువేస్తే -

మూగవోయిన గొంతుకా... ఆగిపోయిన గుండెకాయ....మూత పడిన కళ్ళూ.... ఆరిపోయిన ఊపిరి కొడిగట్టిన దీపం....మంచుముక్క సాయూజ్యం.... త్రుళ్ళుతూ.... గెంతుతూ.... దుమికే చరత్వం జడమై.... అచలమై.... అస్థిరమై.... అశాశ్వతమైతే ఇంటెల్లిపాదినీ ఉత్తేజపరచిన చైతన్యం.... నిస్తేజమై....నిశ్చలమై....నిర్వికారమైఅబద్ధమైతే ... సచేతనమూ. సహేతుకమూ సజీవమూ అయిన మేధ-సృష్టిలోనే ఉత్తమ సృష్టి- పారగాన్ ఆఫ్ ఆల్ యానిమల్స్- తీరా చూస్తే ఏముందీ .. ?పిడికెడు మట్టిలో గుప్పెడు బూడిద- ఓహ్! గాడ్! వై పిక్ ఆన్ మి? జడిగా... గడబిడగా.... తడి గుండెలు తడబడగా.... మాతృమూర్తి రోదన.... సుడితిరిగే ఆక్రందన.... జీవుని వేదన ..... ప్రాణి యాతన..... దుర్భరమైన ఈ నిజం అబద్ధం కావాలనే తపన ఆవేశం.. ఆక్రోశం. .ఆరాటం .. చేష్టలు దక్క. మాటలు కట్టి స్తబ్ధత.... నిశ్శబ్దత... చేతస్సులోని రోచిస్సు....గాలివాటు దీపమేనా? అంతేనా ???

వాట్ ఎ పీస్ ఆఫ్ వర్క్ ఈజ్ మాన్! హౌ నోబుల్ ఇన్ రీజన్! హౌ ఇన్‌ఫినిట్ ఇన్ ఫాకల్టీ!

అనంతమైన విశ్వంలో ఏ మూలో చేతనత్వం.... బియాండ్ ది హొరైజన్....

సోలార్ సిస్టమ్ స్టెల్లార్ సిస్టమ్
ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్
హౌ ఐ వండర్ వాట్ యు ఆర్

ఎక్కడో.... ఏ రూపంలోనో.... చలనం.... కదలిక.... "దివిజకవివరు గుండియల్ దిగ్గురనగ" సజీవమూ.... సచేతనమైన.... మేధ.... సుదూరంగా.... సుదీర్ఘంగా రోదస్సులోనికి పయనమై.... పవనమై.... సింగిల్ సెల్ మల్టిపుల్ సెల్స్ జైగోట్ ఫీటస్-ఇన్‌ఫాంటిసిపేషన్.

స్త్రీత్వం.... మాతృత్వం.... విశ్వం.... ప్రాణీ.... తల్లీ.... బిడ్డా....

ఓ తల్లి కడుపు పండి.... కేర్.... క్వువ్వా.... హువ్వా....

అది ప్రణవం